క్లుప్తంగా

అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

గుడ్లూరు: గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయాల పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్, వెల్ఫేర్ అసిస్టెంట్‌లతో ఎంపీడీఓ మంగళవారం సమీక్ష నిర్వహించారు. వచ్చిన అర్జీలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీదారులకు ఎండార్స్‌మెంట్ ఇవ్వాలన్నారు.

బస్‌లో చోరీపై ఫిర్యాదు

పామూరు: ఆగి ఉన్న బస్సులో చోరీపై డ్రైవర్లు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తెలంగాణకు చెందిన బస్సు సోమవారం మధ్యాహ్నం తెలంగాణలోని కోరుట్లలో బయలుదేరి మంగళవారం వేకువజామున 4.30 గంటలకు పామూరు బస్టాండ్‌కు చేరుకుంది. డ్రైవర్‌లు డి.రాజయ్య, బి.మహేష్ ఇద్దరూ బస్సులో నిద్రించారు. తెల్లవారి నిద్రలేచి చూసేసరికి వారు తలదగ్గర పెట్టుకున్న బ్యాగ్, టిమ్, రూ.150 నగదు, ఐడీ కార్డ్, చార్ట్, సెల్, చార్జర్ చోరీకి గురయ్యాయి. దీనిపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై కె.సురేష్‌యాదవ్‌కు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు



నియామక పత్రాలు అందజేస్తున్న సబ్‌కలెక్టర్

కందుకూరు: ఆర్టీసీలో పనిచేస్తూ మరణించిన ఉద్యోగుల కుటుంబసభ్యులకు కారుణ్య నియామకాల కింద ప్రభుత్వ ఉద్యోగాలుగా నియమించారు. కలెక్టర్ ఉత్తర్వుల మేరకు సబ్‌కలెక్టర్ శోభిక ఈ మేరకు నియామక పత్రాలు అందజేశారు. వీరిలో కందుకూరు సబ్‌కలెక్టర్ కార్యాలయ సబార్డినేట్‌గా ఆదియాలము శ్రీకాంత్, జి. శివకుమారిలను నియమించారు. అలాగే కె.రంగమ్మకు కొనకమిట్ల తహసీల్దార్ కార్యాలయంలో, టి. ఈసమ్మకు వెలిగండ్ల, ఎన్ ప్రసాద్ కనిగిరి, పి.సురేష్‌లకు హనుమంతునిపాడు తహసీల్దార్ కార్యాలయాల్లో ఉద్యోగులుగా నియమిస్తూ నియామక ఉత్తర్వులు అందజేశారు. కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు పొందిన వారికి సబ్‌కలెక్టర్ అభినందనలు తెలిపారు.

ఉరేసుకొని కార్మికుడు ఆత్మహత్య



దీనబందు సాహూ మృతదేహం

ఉలవపాడు: ఉరేసుకొని కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మండల పరిధిలోని కరేడు పంచాయితీ అలగాయపాలెం మంజునాథ హేచరీలో మంగళవారం జరిగింది. వివరాలు.. ఒరిస్సాకు చెందిన దీన బంధుసాహూ (27) హేచరీలో కార్మికుడిగా పని చేస్తున్నాడు. సాహూ అతని అన్న ఇద్దరూ పని చేసుకుంటున్నారు. అతని అన్న 15 రోజుల క్రితం ఇంటికి వెళ్లాడు. రూమ్ లో ఒక్కడే ఉంటున్న సాహూ మధ్యాహ్నం ఒంటి గంటకు డ్యూటీ చేసుకుని రూమ్‌కు వచ్చాడు. తరువాత మిగిలిన కార్మికులు వెళ్లి చూడగా బాత్ రూమ్‌లో వైరుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మరణానికి కారణాలు తెలియరాలేదు. పోలీసులు సంఘటనా స్థలిని వెళ్లి పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సీహెచ్‌సీ వైద్యశాలకు తరలించారు. మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. ఎస్సై త్యాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్నికలకు రెండు పోలింగ్ కేంద్రాలు

సీఎస్‌పురం: ఎమ్మెల్సీ ఎన్నికలకు మండలంలో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ తహీల్దార్ మాధవరావు తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు మార్చి 13న జరగనున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఆర్‌ఐ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

జామాయిల్ కర్రకు మంచి గిరాకీ



వేములపాడు ప్రాంతంలో సాగు చేసిన జామాయి తోటలు



లారీలకు లోడు చేసేందుకు సిద్ధంగా ఉంచిన జామాయిల్ కర్ర బార్లు

- భారీగా తరలుతున్న కర్ర
- మంచి ధర లభిస్తుండటంతో రైతుల హర్షం

హనుమంతునిపాడు: జామాయిల్ కర్రకు మంచి గిరాకీ రావడంతో మండలం నుంచి భారీగా ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు తరలుతోంది. మండలంలో తువ్వ భూములున్న వేములపాడు, మహమ్మదాపురం, రాజుగారిపల్లి, ముక్కువారిపల్లి, రంగంపేట, లింగంగుంట్ల, పెద్దగొల్లపల్లి, తిమ్మారెడ్డిపల్లి, గాయంవారిపల్లి, దాసరిపల్లి, కొండారెడ్డిపల్లి, రశీదుపురం, హనుమంతునిపాడు, హాజీపురం తదితర గ్రామాల్లో తువ్వ భూముల్లో 15 వేల హెక్టార్లకు పైబడి జామాయిల్ తోటలు సాగులో ఉన్నాయి. గత టీడీపీ హయాంలో వర్షాలు అనుకూలించక సామాజిక వనాలు బాగా దెబ్బతిన్నాయి. జామాయిల్ సాగు చేసిన రైతులకు నష్టాలే మిగిలాయి. ఆ సమయంలో కర్ర టన్ను రూ.1000 కూడా కొనుగోలు చేసే నాథుడే కరువయ్యారు.

➤ గత మూడేళ్ల నుంచి వర్షాలు అనుకూలంగా వర్షాలు పడుతున్నాయి. దీంతో సామాజిక వనాలు ఏపుగా పెరుగుతున్నాయి. జామాయిల్ కర్రకు మంచి గిరాకీ వస్తుండడంతో రైతుకు మంచి లాభాలు వస్తున్నాయి. టమోటా తోటలు సాగు సమయంలో వాసం కర్ర టన్ను రూ.4,500 ధర పలికింది. వాసం కర్ర కర్ణాటక రాష్ట్రానికి ఎక్కువగా తరలిస్తుంటారు. జామాయిల్ కర్ర బార్లు మంచి నాణ్యత ఉన్న కర్రను కోత కోసి అమ్ముతున్నారు. ముడి కర్ర బార్లు టన్ను రూ.4 వేల నుంచి రూ.4500 వరకు పలుకుతోంది. తాట తీసిన కర్ర కర్ణాటక పేపర్ మిల్లుకు తరలుతోంది. తాటతీయని ముడి కర్ర శ్రీకాళహస్తీ అట్ట తయారీ మిల్లుకు తరలుతోంది. వేములపాడు నుంచి ప్రతి రోజు 20 నుంచి 25 లారీలకర్ర వివిధ ప్రాంతాలకు ఎగుమతి అవుతోంది. టన్ను జామాయిల్ కర్ర కోత కూలీ రూ.800 ఇస్తున్నారు. జామాయిల్ కర్రకు గిరాకీ రావడంతో రైతులు మంచి లాభాలు రాబడుతున్నారు. కూలీలకు ఉపాధి దొరుకుతుంది.



ఇతర జిల్లాలకు తర్లుతున్న జామాయిల్ కర్ర

ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



వీవీ శేషయ్యను సన్మానిస్తున్న పాఠశాల యాజమాన్యం

కందుకూరు అర్బన్: స్థానిక సెయింట్ పీటర్స్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఇనకొల్లు మస్తానయ్య అధ్యక్షత మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంపూర్ణ మాట్లాడుతూ తెలుగు భాష మాధుర్యాన్ని తెలుగు బిడ్డగా పుట్టిన ప్రతి ఒక్కరూ ఆస్వాదించాలని కోరారు. అనంతరం విశ్రాంత తెలుగు పండితులు వీవీ శేషయ్య, 23 ఏళ్ల పాటు తెలుగును బోధించిన రత్నంలను ఘనంగా సన్మానించారు. అనంతరం వ్యాసరచన, పద్య పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ షిబా డేవిడ్, తెలుగు ఉపాధ్యాయురాలు బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

పీసీపల్లి: దేశభాషల్లో తెలుగు లెస్స అని ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాలలో మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. హెచ్ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ తెలుగు భాష అభివృద్ధికి కృషి చేసిన మహనీయుల చరిత్రలు వివరించారు. తెలుగు భాషా కవులు, తెలుగు తల్లి వేషధారణలో విద్యార్థులు అలరించారు. విద్యార్థులను హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

సామాజిక న్యాయంతోనే మార్పు సాధ్యం

– మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి రూరల్: సామాజిక న్యాయంతోనే సమాజ మార్పు సాధ్యమని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మంగళవారం అంతర్జాతీయ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ సామాజిక న్యాయంలో న్యాయ వ్యవస్థ పాత్ర, రాజ్యాంగంలోని హక్కులు బాధ్యతలు, ఉచిత న్యాయ సహాయం గురించి విపులంగా వివరించారు. సామాజిక హక్కుల చట్టాల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో పారాలీగల్ వలంటీర్, గుడ్ హెల్ప్ ప్రతినిధి మంద్రు రమేష్, నవకుమార్, కౌన్సిలర్లు దాసరి మురళీ, పెన్నా ఏడుకొండలు, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని 14వ వార్డులో మంగళవారం చైర్మన్ అబ్దుల్ గఫార్, కౌన్సిలర్ దేవకి సత్యావతి పర్యటించారు. తక్షణ పారిశుధ్య చర్యలపై మున్సిపల్, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో శానటరీ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ చెన్నకేశవులు, శానిటరీ సెక్రటరీలు సులోచన, దేవస్థాన కమిటీ అధ్యక్షుడు గొంట్లా మల్లికార్జున, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ పథకాలు వివరించాలి



చెమిడిదిపాడులో మాట్లాడుతున్న నాయకులు

గుడ్లూరు: ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికీ తిరిగి వివరించి టీడీపీ చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలని వైఎస్సార్ సీపీ మండల సచివాలయ జేసీఎస్ గాజుల కిషోర్, జెడ్పీటీసీ కోర్నిపాటి బాపిరెడ్డి, ఎంపీపీ పులి రమేష్ అన్నారు. మండలంలోని చెమిడిదిపాడు, పోట్లూరు, పాజర్ల, స్వర్ణాజీపురం గ్రామాల్లో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు మంగళవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు ప్రజలతో మమేకమై వారికి అందుతున్న ప్రభుత్వ పథకాల గురించి, చేసిన మంచి పనులు వివరిస్తూ సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అనంతరం గృహ సారథులకు ప్రచార కిట్లు అందచేశారు. మాజీ ఏఎంసీ చైర్మన్ సూర్యనారాయణ, మండల మీడియా అధికార ప్రతినిధి బిల్లా రమణయ్య, సర్పంచ్‌లు పాటి వెంకటేశ్వర్లు, పుసపాటి సుబ్బరాజు, చిత్తారి ప్రమీల మల్లికార్జున, మాజీ సర్పంచ్ రాఘవ, ఈర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల తనిఖీ

గుడ్లూరు: మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ మంగళవారం తనిఖీ చేశారు. ఎస్టీ కాలనీ సంఘం దగ్గర నుంచి ఆర్సీ అగ్రహారం గ్రామానికి వెళ్లే రహదారిని మరమ్మతులు చేస్తున్నారు. పని వద్ద కూలీల మస్టర్లను ఎంపీడీఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలంతా తప్పనిసరిగా సమయ పాలన పాటించాలన్నారు. ఇచ్చిన కొలతలు ప్రకారం పనులు చేస్తే రూ.257 కూలీ వస్తుందన్నారు. పనుల వద్ద ఎటువంటి అవకతవకలకు అవకాశం లేకుండా చూడాలని ఎంపీఓకు సూచించారు. టెక్నికల్ అసిస్టెంట్‌లు ప్రతి రోజు జరుగుతున్న పనులను పర్యవేక్షణ చేయాలన్నారు. ఎంపీడీఓ వెంట ఏపీఓ వినయ్, ఈసీ వెంకటేశ్వర్లు, టెక్నికల్ అసిస్టెంట్ హరినారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ బ్రహ్మయ్య ఉన్నారు.

ప్రకృతి వ్యవసాయ పంటల పరిశీలన



ద్రవ జీవామృతం తయారీని పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

కందుకూరు రూరల్: వెంకటాద్రిపాలెంలో సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ పంటలను ఐసీఏఆర్, సీటీఆర్ఐ, కేవీకే శాస్త్రవేత్తలు, ఏపీసీఎన్ఎఫ్ వారు మంగళవారం పరిశీలించారు. కేవీకే శాస్త్రవేత్త ఎస్.జ్యోతి ర్మాయి, ఏపీసీఎన్ఎఫ్ ఎస్‌డీఏ వి.సునీతలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టులో భాగంగా పరిశీలించినట్లు తెలిపారు. రైతు వెంకటేశ్వర్లు ప్రకృతి వ్యవసాయంలో మిరప, టమోటా సాగు చేస్తున్నారు. పంటలు సాగు చేసే విధానాన్ని పరిశీలించి సూచనలు, సలహాలు ఇచ్చారు. తెగుళ్లు, పురుగుల నివారించేందుకు ఎలాంటి పద్ధతులు పాటించాలో రైతుకు తెలియజేశారు. మన చుట్టూ, ఇళ్లల్లో అందుబాటులో ఉండే వాటితోనే ద్రవాలు, కషాయాలు తీయారు చేసుకొని తెగుళ్లు నివారించుకోవచ్చన్నారు. దీని వల్ల భూమి కూడా సారవంతమవుతుందన్నారు. ద్రవ జీవామృతం తయారు చేసి చూపించారు. వీరి వెంట ఏపీసీఎన్ఎఫ్ ఆర్పీ పి.మాధవ, ఐసీఆర్పీ సీహెచ్.రాజా ఉన్నారు.

పశుపోషకులకు అందుబాటులో ఉండాలి



వైద్యాధికారిణితో మాట్లాడుతున్న ఎంపీపీ వాకా వెంకటరెడ్డి

మర్రిపూడి: పశుపోషకులకు అందుబాటులో ఉండి మూగజీవాలకు సేవలు అందించాలని ఎంపీపీ వాకా వెంకటరెడ్డి అన్నారు. స్థానిక పశువైద్యశాలను మంగళవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా పశువైద్యశాలలో జరిగిన మరమ్మతు పనులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సిబ్బందిలో కనీసం ఒకరైనా వైద్యశాలలో ఉదయం 8 గంటల సమయంలో పశువులు పొలం వెళ్లేలోపు అందుబాటులో ఉండి మూగ జీవాలకు సేవలందించాలని వైద్యాధికారి శ్రావణికి సూచించారు. సబ్సిడీపై అందజేస్తున్న యంత్రాల గురించి అడిగి తెలుసుకున్నారు. మందులు, రికార్డులు, పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యశాలలో సిబ్బంది కొరత విషయాన్ని వైద్యాధికారి శ్రావణి ఎంపీపీ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంట సర్పంచ్ కదిరి భాస్కర్, పీఆర్ఏఈ జాలయ్య, మాచేపల్లి నాగయ్య, అలికేపల్లి కోటేశ్వరరావులు ఉన్నారు.

8 మద్యం బాటిళ్లు స్వాధీనం

సింగరాయకొండ: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో అక్రమంగా మద్యం అమ్ముతున్న సోమరాజుపల్లి పంచాయతీ ఆవులవారిపాలెంకు చెందిన సాదం కొండయ్యను అదుపులోనికి తీసుకుని 8 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై షేక్ ఫిరోజ్‌ఫాతిమా తెలిపారు. బస్టాండు సెంటర్లో అక్రమ మద్యం అమ్మకాలు జరుగుతున్నాయన్న సమాచారంతో నిఘా పెట్టి పక్కా సమాచారంతో దాడి చేసి స్వాధీనం చేసుకున్నామని వివరించారు. మండలంలో ఎక్కడైనా బెల్టుషాపులు నడుపుతున్నా బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగినా, అక్రమ మద్యం అమ్మకాలు జరిపినా వారిపై కేసులు బనాయిస్తామని హెచ్చరించారు. కొండయ్య పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఫిరోజ్ ఫాతిమా వివరించారు. హెడ్ కానిస్టేబుల్ రమణయ్య, శ్రీహరి పాల్గొన్నారు.

సామాజిక న్యాయం సీఎం జగన్‌తోనే సాధ్యం

పామూరు: రాజ్యాధికారంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అధిక ప్రాధాన్యం ఇచ్చి సామాజిక న్యాయం చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా పరిశీలన, పంచాయతీల వారీగా ఓటర్ల వివరాలను సిద్ధం చేసుకోవడం, వివరాల సేకరణపై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హుసేన్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. కోఆప్షన్ నాయబ్‌రసూల్, గోవిందయ్య, గట్లా విజయబాస్కర్‌రెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వర రెడ్డి, బద్దిపూడి మార్కు, బాలిరెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలి

లింగసముద్రం: గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు అవగాహనలో లింగసముద్రం, తిమ్మారెడ్డిపాలెం గ్రామాల్లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ కన్వీనర్ల కో ఆర్డినేటర్ పరికూటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలన్నారు. గ్రామాల్లో గృహ సారథులకు అప్పగించిన గృహాలను పరిశీలించి వారికి ఎలాంటి పథకాలు అందుతున్నాయో తెలుసుకోవాలన్నారు. అర్హత ఉండి ఏమైనా పథకాలు రాకపోతే వారికి వచ్చేలా కృషి చేయాలన్నారు. ఎంపీపీ పెన్నా కృష్ణయ్య, మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి, పంచాయతీ సర్పంచ్ పులి రాఘవులు, పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

టంగుటూరు: పశపోషకులు పశువుల్లో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని పశుసంవర్ధకశాఖ జేడీ డాక్టర్ బేబీరాణి అన్నారు. మండలంలోని జమ్ములపాలెం రైతు భరోసా కేంద్రంలో మంగళవారం పశువిజ్ఞాన బడి నిర్వహించారు. ఈ సందర్భంగా జేడీ పథకాల గురించి వివరించారు. జగనన్న పాలవెల్లువ కార్యక్రమం గురించి రైతులకు తెలియజేసి, పెరిగిన పాల ధరల గురించి రైతులకు తెలిపారు. పాలు పోసే రైతుల సంఖ్య పెంచాలని అమూల్ సెక్రటరీ, వీఏఏలను ఆదేశించారు. సూరారెడ్డిపాలెం పశుసంవర్ధక డాక్టర్ విజయ మాధవి, రైతులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లకు మెడికల్ కిట్ల పంపిణీ

కొండపి(టంగుటూరు): ఉపాధి హామీ కూలీలకు పనిచేస్తున్న సమయంలో ప్రమాదం జరిగితే ప్రథమ చికిత్స అందించాలని మండల ప్రత్యేకాధికారి అన్నపూర్ణ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు మంగళవారం మెడికల్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పని ప్రాంతంలో కిట్లను అందుబాటులో ఉండి అనంతరం పీహెచ్‌సీకి పంపించాలన్నారు. ఎంపీడీఓ బ్రహ్మయ్య, ఏపీఓ మహాలక్ష్మి, ఫీల్డు అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పోస్టల్ ఉద్యోగుల నిరసన



నిరసన తెలియజేస్తున్న పోస్టల్ ఉద్యోగులు

కందుకూరు అర్బన్: కేంద్ర ప్రభుత్వం పోస్టల్ ఉద్యోగులపై ఆచరణ సాధ్యం కాని టార్గెట్లను విధిండాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక పోస్టాఫీస్ గేటు వద్ద ఉద్యోగులు మంగళవారం నిరసన చేపట్టారు. కార్యక్రమానికి మద్దతు తెలిపిన పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. బ్రహ్మానందం మాట్లాడుతూ పోస్టల్ శాఖలో వివిధ పథకాల పేరుతో రోజు రోజుకి పెరిగిపోతున్న మేళాలు, వాటిని ఎలాగైనా పూర్తి చేయాలని అధికారులు ఒత్తిడి చేయడం వెంటనే విరమించుకోవాలని కోరారు. వాటి కోసం అధికారులు పాల్పడుతున్న అనైతిక చర్యలు, వ్యక్తిగత దూషణలను మానుకోవాలని హితవు పలికారు. ఏఐపీఈయూ గ్రూపు –సి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పిలుపు మేరకు నిరసన నిర్వహించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ సెక్రటరీ ఎం. రాజశేఖర్, కె.కొండయ్య, చంద్రశేఖర్, తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

కందుకూరు డివిజన్

90102 24456

Office mail : sakshiongads@gmail.com

పెదపట్టుపాలెం గ్రామ పంచాయితీ కార్యాలయం

టెండరు ప్రకటన   తేది: 20-02-2023

ఉలవపాడు మండలం, పెదపట్టుపాలెం గ్రామ పంచాయితీ నందు 2023-24సం॥నకు అనగా తేది: 01-04-2023 నుండి 31-03-2024 వరకు ఈ క్రింది పోస్టులకు తేది: 27-02-2023న గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ఉదయం 11.00 గం॥ నుండి మధ్యాహ్నం 02.00 గం॥ల వరకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	వివరములు	పోస్టులు	కాలపరిమితి	ధరావత్తు
1.	స్వీపరు	1	01.04.23 నుండి31.03.24 వరకు	రూ.200/-
2.	PWSస్కీము టర్న్‌కాక్	1	"	రూ.200/-
3.	ఎలక్ట్రీషియన్	1	"	రూ.200/-

సం/- పంచాయితీ కార్యదర్శి, పెదపట్టుపాలెం గ్రామ పంచాయితీ, ఉలవపాడు మండలం.

భీమవరం గ్రామ పంచాయితీ కార్యాలయం

టెండరు ప్రకటన   తేది: 20-02-2023

ఉలవపాడు మండలం, భీమవరం గ్రామ పంచాయితీ నందు (2023-24సం॥)నకు అనగా తేది: 01-04-2023 నుండి 31-03-2024 వరకు ఈ క్రింది పోస్టులకు తేది: 27-02-2023న గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ఉదయం 11.00 గం॥ నుండి మధ్యాహ్నం 01.00 గం॥ల వరకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	వివరములు	పోస్టులు	కాలపరిమితి	ధరావత్తు
1.	స్వీపరు	3	01.04.23 నుండి 31.03.24 వరకు	రూ.200/-
2.	PWS స్కీము టర్న్‌కాక్	2	01.04.23 నుండి 31.03.24 వరకు	రూ.200/-
3.	PWS స్కీము వాచ్‌మెన్	1	01.04.23 నుండి 31.03.24 వరకు	రూ.200/-
4.	ఎలక్ట్రీషియన్	1	01.04.23 నుండి 31.03.24 వరకు	రూ.200/-

సం/- పంచాయితీ కార్యదర్శి, భీమవరం గ్రామ పంచాయితీ, ఉలవపాడు మండలం.

మన్నేటికోట గ్రామ పంచాయితీ కార్యాలయం

టెండరు ప్రకటన   తేది: 20-02-2023

ఉలవపాడు మండలం, మన్నేటికోట గ్రామ పంచాయితీ నందు 2023-24సం॥నకు అనగా తేది: 01-04-2023 నుండి 31-03-2024 వరకు ఈ క్రింది పోస్టులకు తేది: 27-02-2023న గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ఉదయం 10.00 గం॥ నుండి మధ్యాహ్నం 01.00 గం॥ల వరకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	వివరములు	పోస్టులు	కాలపరిమితి	ధరావత్తు
1.	టర్న్‌కాక్	1	01.04.23 నుండి 31.03.24 వరకు	రూ.200/-
2.	ఎలక్ట్రీషియన్	1	"	రూ.200/-

సం/- పంచాయితీ కార్యదర్శి, మన్నేటికోట గ్రామ పంచాయితీ, ఉలవపాడు మండలం.

క్రిష్ణాపురం గ్రామ పంచాయితీ కార్యాలయం

టెండరు ప్రకటన   తేది: 20-02-2023

ఉలవపాడు మండలం, క్రిష్ణాపురం గ్రామ పంచాయితీ నందు 2023-24సం॥నకు అనగా తేది: 01-04-2023 నుండి 31-03-2024 వరకు ఈ క్రింది పోస్టులకు తేది: 27-02-2023న గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ఉదయం 10.00 గం॥ నుండి మధ్యాహ్నం 01.00 గం॥ల వరకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	వివరములు	పోస్టులు	కాలపరిమితి	ధరావత్తు
1.	టర్న్‌కాక్	1	01.04.23 నుండి 31.03.24 వరకు	రూ.200/-

సం/- పంచాయితీ కార్యదర్శి, క్రిష్ణాపురం గ్రామ పంచాయితీ, ఉలవపాడు మండలం.

బద్దిపూడి గ్రామ పంచాయితీ కార్యాలయం

టెండరు ప్రకటన   తేది: 20-02-2023

ఉలవపాడు మండలం, బద్దిపూడి గ్రామ పంచాయితీ నందు 2023-24సం॥నకు అనగా తేది: 01-04-2023 నుండి 31-03-2024 వరకు ఈ క్రింది పోస్టులకు తేది: 27-02-2023న గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ఉదయం 10.00 గం॥ నుండి మధ్యాహ్నం 01.00 గం॥ల వరకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	వివరములు	పోస్టులు	కాలపరిమితి	ధరావత్తు
1.	టర్న్‌కాక్	1	01.04.23 నుండి 31.03.24 వరకు	రూ.200/-

సం/- పంచాయితీ కార్యదర్శి, బద్దిపూడి గ్రామ పంచాయితీ, ఉలవపాడు మండలం.

వీరేపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం

టెండరు ప్రకటన   తేది: 20-02-2023

ఉలవపాడు మండలం, వీరేపల్లి గ్రామ పంచాయితీ నందు 2023-24సం॥నకు అనగా తేది: 01-04-2023 నుండి 31-03-2024 వరకు ఈ క్రింది పోస్టులకు తేది: 27-02-2023న గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ఉదయం 11.00 గం॥ నుండి మధ్యాహ్నం 02.00 గం॥ల వరకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	వివరములు	పోస్టులు	కాలపరిమితి	ధరావత్తు
1.	స్వీపరు	1	01.04.23 నుండి31.03.24 వరకు	రూ.200/-
2.	PWSస్కీము టర్న్‌కాక్	1	"	రూ.200/-
3.	ఎలక్ట్రీషియన్	1	"	రూ.200/-

సం/- పంచాయితీ కార్యదర్శి, వీరేపల్లి గ్రామ పంచాయితీ, ఉలవపాడు మండలం.

ఆత్మకూరు గ్రామ పంచాయితీ కార్యాలయం

టెండరు ప్రకటన   తేది: 20-02-2023

ఉలవపాడు మండలం, ఆత్మకూరు గ్రామ పంచాయితీ నందు (2023-24సం॥)నకు అనగా తేది: 01-04-2023 నుండి 31-03-2024 వరకు ఈ క్రింది పోస్టులకు తేది: 27-02-2023న గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ఉదయం 10.00 గం॥ నుండి మధ్యాహ్నం 01.00 గం॥ల వరకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	వివరములు	పోస్టులు	కాలపరిమితి	ధరావత్తు
1.	PWS స్కీము టర్న్‌కాక్	02	01.04.23 నుండి 31.03.24 వరకు	రూ.200/-
2.	స్వీపరు	01	01.04.23 నుండి 31.03.24 వరకు	రూ.200/-

సం/- పంచాయితీ కార్యదర్శి, ఆత్మకూరు గ్రామ పంచాయితీ, ఉలవపాడు మండలం.

చాకిచర్ల గ్రామ పంచాయితీ కార్యాలయం

టెండరు ప్రకటన   తేది: 20-02-2023

ఉలవపాడు మండలం, చాకిచర్ల గ్రామ పంచాయితీ నందు (2023-24సం॥)నకు అనగా తేది: 01-04-2023 నుండి 31-03-2024 వరకు ఈ క్రింది పోస్టులకు తేది: 27-02-2023న గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ఉదయం 11.00 గం॥ నుండి మధ్యాహ్నం 02.00 గం॥ల వరకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	వివరములు	పోస్టులు	కాలపరిమితి	ధరావత్తు
1.	స్వీపరు	02	01.04.23 నుండి 31.03.24 వరకు	రూ.200/-
2.	PWS స్కీము టర్న్‌కాక్	03	01.04.23 నుండి 31.03.24 వరకు	రూ.200/-
3.	ఎలక్ట్రీషియన్	01	01.04.23 నుండి 31.03.24 వరకు	రూ.200/-

సం/- పంచాయితీ కార్యదర్శి, చాకిచర్ల గ్రామ పంచాయితీ, ఉలవపాడు మండలం.

చాగొల్లు గ్రామ పంచాయితీ కార్యాలయం

టెండరు ప్రకటన   తేది: 20-02-2023

ఉలవపాడు మండలం, చాగొల్లు గ్రామ పంచాయితీ నందు (2023-24సం॥)నకు అనగా తేది: 01-04-2023 నుండి 31-03-2024 వరకు ఈ క్రింది పోస్టులకు తేది: 27-02-2023న గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ఉదయం 11.00 గం॥ నుండి మధ్యాహ్నం 02.00 గం॥ల వరకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	వివరములు	పోస్టులు	కాలపరిమితి	ధరావత్తు
1.	స్వీపరు	1	01.04.23 నుండి 31.03.24 వరకు	రూ.200/-
2.	PWS స్కీము టర్న్‌కాక్	1	01.04.23 నుండి 31.03.24 వరకు	రూ.200/-
3.	ఎలక్ట్రీషియన్	1	01.04.23 నుండి 31.03.24 వరకు	రూ.200/-

సం/- పంచాయితీ కార్యదర్శి, చాగొల్లు గ్రామ పంచాయితీ, ఉలవపాడు మండలం.

రామాయపట్నం గ్రామ పంచాయితీ కార్యాలయం

టెండరు ప్రకటన   తేది: 20-02-2023

ఉలవపాడు మండలం, రామాయపట్నం గ్రామ పంచాయితీ నందు 2023-24సం॥నకు అనగా తేది: 01-04-2023 నుండి 31-03-2024 వరకు ఈ క్రింది పోస్టులకు తేది: 27-02-2023న గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద ఉదయం 10.00 గం॥ నుండి మధ్యాహ్నం 01.00 గం॥ల వరకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి.

వ.నెం.	వివరములు	పోస్టులు	కాలపరిమితి	ధరావత్తు
1.	స్వీపరు	1	01.04.23 నుండి 31.03.24 వరకు	రూ.100/-
2.	ఎలక్ట్రీషియన్	1	"	రూ.100/-

సం/- పంచాయితీ కార్యదర్శి, రామాయపట్నం గ్రామ పంచాయితీ, ఉలవపాడు మండలం.

వేలం పాట ప్రకటన

కందుకూరు మండలం మాచవరం గ్రామ పంచాయితి నందు చింతలకుంట నందు **2022-23, 2023-24** రెండు సంవత్సరాల కాల వ్యవధికను చేప పిల్లలు వేసి పెంచుకొనుటకు తేది:**24-2-2023** న ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం పాట పాతపంచాయితీ భవనం నందు జరుగును. ఈ కార్యక్రమము డివిజనల్ పంచాయితీ అధికారి, కందుకూరు వారి ఆధ్వర్యంలో జరుగును.

వేలం పాట షరతులు: 1.వేలం పాటలో పాల్గొనిన వారు ధరావత్తు 1000 మరియు మద్దతు ధరలో 25 శాతం సుమారుగా 14,000, కలిపి మొత్తము రూ.15,000/-లు చెల్లించి పాటలో పాల్గొనవలెను. **2.**పాటలో మానసిక వికలాంగులు పాల్గొనరాదు. **3.** వేలంపాటను నిలుపుదల చేయడం కానీ,అవుటకు అధికారము గ్రామ పంచాయితీ వారికి కలదు. **4.**హెచ్చు పాటదారులు పాట ఖరారుఅయిన వెంటనే 50 శాతం డిపాజిట్‌తో కలిపి చెల్లించవలెను. మిగిలిన 50 శాతం పాట ఖరారు అయిన 60 రోజుల్లో చెల్లించవలెను. **5.** ప్రకృతి వైపరీత్యాలు మరియు వ్యక్తుల వల్ల హాని ఎలాంటి నష్టం జరిగిన పంచాయితీ వారికి సంబంధం లేదు. **6.** వేలం పాటను మధ్యలో నిలుపుదల చేయుటకు పంచాయతీకి అధికారం కలదు. **7.** వేలం పాట షరతుల్లో మార్పులు చేర్పులు చేయడానికి పంచాయితీ వారికి అధికారం కలదు. ఏదైనా సలహాలు, సూచనలు ఉన్న ఎడల ఆఫీసు పనివేళలలో పంచాయితీ కార్యదర్శిని సంప్రదించవచ్చు.

ఫోన్ నెంబరు: **9949920860**

ఇట్లు :
పి. అంజయ్య,
పంచాయతి కార్యదర్శి,
గ్రామ పంచాయతి మాచవరం